


# గ్రామ పంచాయతీ కార్యదర్శుల సేవలు అభినందనీయం

గ్రామపంచాయతీ కార్యదర్శుల సేవలు అభినందనీయమని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం కొల్చారం మండల పరిషత్ సమావేశ మందిరంలో మండల ప్రత్యేక అధికారి జిల్లా విద్యాధికారి ప్రొఫెసర్ రాధాకిషన్ అధ్యక్షతన మండల స్థాయి అధికారులు పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక అధికారులతో మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, సమస్యలు,మిషన్ భగీరథ తాగునీటి సరఫరా తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు.




శుక్రవారం 26 సెప్టెంబర్ 2025 పేజీలు : 10

# పహారా వేసే బాధ్యత మీపైనే

పోచారం ప్రాజెక్టు ను సందర్శించిన ఎస్పీ

పర్యాటకుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

జిల్లా ఎస్పీ డి వి శ్రీనివాస్ రావ్ ఆదేశం



# ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందించాలి

మండలంలో విస్తృతంగా పర్యటించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మోడల్ స్కూల్ కేజీబీవీలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పి.హెచ్.సీ ద్వారా అందిస్తున్న వైద్య సేవల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పిల్లల ఆరోగ్య పరిరక్షణ కోసం స్వస్త్ నారి సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా సీ.హెచ్. సీలో నిర్వహిస్తున్న ప్రత్యేక ఆరోగ్య శిబిరంలో పిల్లల వైద్య నిపుణులు, ఇతర స్పెషలిస్టు డాక్టర్లు అందుబాటులో ఉన్నారా అని పరిశీలించారు.

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

- స్వస్త్ నారి సశక్తి పరివార్ అభియాన్ వైద్య శిబిరాలు ద్వారా ప్రజలకు మెరుగైన వైద్యసేవలు
- పాఠశాలల అభివృద్ధి పనులు పక్కా ప్రణాళిక ద్వారా పటిష్ట చర్యలు
- టేక్మాల్ మండల కేంద్రంలోని పీ.హెచ్.సీ, మోడల్ స్కూల్, కే.జీ.బీవీ పాఠశాలలో తనిఖీ
- స్వస్త్ నారి సశక్తి పరివార్ అభియాన్ వైద్య శిబిరాలు ద్వారా ప్రజలకు మెరుగైన వైద్యసేవలు



# ట్రిపుల్ ఆర్ అలైన్మెంట్ వెంటనే మార్చాలి.

**భూములు కోల్పోతున్న రైతులకు భూమికి భూమి ఇవ్వాలి.**

**27న సంగారెడ్డి కలెక్టరేట్ వద్ద ధర్నా.**

**సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు.**



**కొండాపూర్ ప్రజా జ్యోతి** ట్రిబుల్ఆర్ అలైన్మెంట్ వెంటనే మార్చి రైతులకు న్యాయం చేయాలనీ సిపిఎం సంగారెడ్డి జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు ప్రభుత్వం ను డిమాండ్ చేశారు. సిపిఎం ఆధ్వర్యంలో కొండాపూర్ మండలం లోని మారేపల్లి, రాంపూర్ తండా, శివ్వన్న గూడెం గ్రామాలలో ట్రిపుల్ ఆర్ లో భూములు కోల్పోతున్న రైతులతో సమావేశం అయ్యారు. పచ్చని పంటలు పండే ఈ చేను వదిలి మేము ఎలా బ్రతకాలని సిపిఎం నాయకులతో రైతులు అన్నారు. మా జీవనదారం అయినా పొలాలు విడిచి మేము ఉండలేమాన్నరు. మా ప్రాణాలు వదులుతాము కానీ భూములు వదులుకోమాన్ని రైతులు అన్నారు.ఈ సందర్బంగా జయరాజు మాట్లాడుతూ ట్రిపుల్ ఆర్ లో పెద్దల భూముల కోసం పేద రైతులను బలి చేయొద్దనీ ప్రభుత్వంను హెచ్చరించారు..ట్రిపుల్ ఆర్ అలైన్మెంట్ వెంటనే మార్చాలనీ ప్రభుత్వం ను డిమాండ్ చేశారు.రైతులు దైర్యం గా ఉండాలని, మీకు అండగా సిపిఎం ఉంటుందని అన్నారు.పెద్దల భూములు కాపాడుటకు మండలంలో అత్యధిక గా , బలహీన వర్గాల, పేదల భూములే పోతున్నాయి. ప్రభుత్వం అధికారులు వెంచర్లను కాపాడుటకు తీవ్రమైన ప్రయత్నం చేస్తున్నదని అన్నారు. ప్రభుత్వానికి చిత్త శుద్ధి లేధన్నారు. అలైన్ మెంట్ మార్చకుంటే అడ్డుకుందామని చెప్పారు. ట్రిబుల్ ఆర్ అలైన్ మెంట్ మార్చాలని, తప్పనిసరి పరిస్థితుల్లో భూములు తీసుకోవాల్సి వస్తే భూమికి బదులు భూమి కొనివ్వాలని, బహిరంగ మార్కెట్ ప్రకారం ధర చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 27న సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆఫీస్ వద్ద ట్రిబుల్ ఆర్ బాధితుల పక్షాన సీపీఐ (ఎం) చేపట్టనున్న ధర్నా లో రైతులు స్వచ్ఛందంగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మాణిక్, జిల్లా కమిటి సభ్యులు కృష్ణ మండలం కార్యదర్శి రాజయ్య, రైతులు పరమేష్, విట్టల్ వినోద్ ముకుంద రెడ్డి భీమ్ సింగ్ లాలు నాయక్ శివ రాములుతదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



తూప్రాన్ మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి

**తూప్రాన్ ప్రజాజ్యోతి సెప్టెంబర్ 25** ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తూప్రాన్ నగరపాలక సంస్థ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి తెలిపారు. స్వచ్ఛతాహి సేవ 2025 కార్యక్రమంలో భాగంగా ఏక్ దిన్ ఏక్ గంట ఏక్ సాత్ శ్రమదాన్ అనే కార్యక్రమంలో భాగంగా కమిషనర్ ఆధ్వర్యంలో పురపాలక సంఘ పరిధిలోని పెద్ద చెరువు కట్ట మరియు స్మశాన వాటికకు వెళ్లే దారిలో శ్రమదానం కార్యక్రమం పాల్గొన్నారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. పరిసరాల పరిశుభ్రతకు ప్రతిఒక్కరూ సమయం కేటాయించాలన్నారు. తడి పొడి చెత్తను వేరు చేస్తూ మున్సిపల్ వాహనాల్లోనే వేయాలని కోరారు. అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలనే ఆదేశించారు. స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థలు, యువత, సంఘాలు పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

# ఏక్ దిన్ ఏక్ గంట ఏక్ సాత్ స్వచ్ఛ అభియాన్.



ఎంపీడీవో రమేశ్ బాబు



**పారిశుద్ధ్యం స్వచ్ఛత పురస్కరించుకొని పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం**

**కల్హే ర్.25. సెప్టెంబర్ ట(ప్రజా జ్యోతి ఊ** సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హార్ మండలం రాపర్తి గ్రామ గ్రామపంచాయతీ వద్ద వద్ద స్వచ్ఛతా హి సేవలో భాగంగా ఏక్ దిన్ ఏక్ గంట ఏక్ సాత్. అని కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఒక ముఖ్య ఉద్దేశం శ్రమదానం చేయడం కల్పికట్టుగా పారిశుద్ధ్య కార్మికుల నుంచి మొదలుకొని ఉన్నతాధికారుల వరకు ప్రత్యేక పరిశుభ్రత పరిశుద్యం పరిసరాల పర్యావరణాన్ని పరిరక్షించడమే ముఖ్య ఉద్దేశమని రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలలో ఇదొకటని ప్రతి ఒక్క కర్తవ్యమని రమేష్ బాబు తెలిపారు శ్రమదానం కార్యక్రమంలో ఎంపీడీఓ, ఎంసో ,ఎంపీ, ఏపీఎం, జీపీ. ప్రత్యేక అధికారి, ఎస్. హెచ్.. గ్రూప్ సభ్యులు, పీస్ మరియు జీపీ సిబ్బందితో కలిసి పాల్గొన్నారు. గ్రామం గ్రామంలోని పలు పార్టీ నాయకులు. సంస్థలు యువకులు ఉత్సాహవంతులు వక్తలు ప్రజలు పాల్గొన్నారు

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

: కొండాపూర్ ఎస్సై సోమేశ్వరి సూచనలు:



**కొండాపూర్ ప్రజా జ్యోతి** రానున్న రెండు రోజులపాటు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో కొండాపూర్ మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ సోమేశ్వరి సూచించారు. అత్యవసరమైతే తప్ప ఎవరూ బయటికి రావద్దని దసరా సెలవుల నేపథ్యంలో విద్యార్థుల పట్ల జాగ్రత్తలు వహించాలని రైతులు పంట పొలాల్లో విద్యుత్తు స్తంభాలు. వైర్లతో జాగ్రత్తలు వహించి అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా ఆమె సూచించారు.

## శుభకార్యానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి!

బండారి సంతోష గంగాధర్



**శివ్వంపేట ప్రజా జ్యోతి సెప్టెంబర్ 25:** శివ్వంపేట మండలం పిల్లుట్ల గ్రామానికి చెందిన కుమ్మరి నాగరాజు కూతురు ప్రత్యూష సారీ ఫంక్షన్ కు ముఖ్య అతిథిగా హాజరైన మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డి, ప్రముఖ సంఘ సేవకులు బీసీ నాయకులు బండారి సంతోష గంగాధర్ నాయిని బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు స్వామి కాంగ్రెస్ నాయకులు బండారి ముత్యాలు, బండారి యాదగిరి బండారి శ్రీను, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బండారి నాగేష్. పిల్లి నరేష్. పిల్లి అంజయ్య. గొల్లపల్లి పెద్ద నరసన్న.మంగలి శ్రీను. బండారి సాయి కిరణ్. బండారి శ్రీకాంత్. గాండ్ల దాసు.కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఝూరసంగం లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి)** మండల కేంద్రంలోని స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 2011-12 మధ్య చదువుకున్న పూర్వ విద్యార్థులు గురువారం ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులందరు ఒకరినొకరు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులకు పూలమాలలు వేసి జ్ఞాపికలను అందజేశారు. పూర్వ విద్యార్థులు గురువులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. అనంతరం ఫోటోలు దిగి మధుర స్మృతులను నెమరువేసుకున్నారు. ఈ సమ్మేళనంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు శివకుమార్, ప్రశాంత్, మోసిన్, సిరాజోద్దీన్, ఇబ్రహీం, చిరంజీవి,విజయ్, చంద్రశేఖర్, ప్రవీణ్ కుమార్, కపిల్,రాజు, పవన్ స్వామి, రమాదేవి, నాగలక్ష్మి, శోభారాణి, సుమలత, పద్మ,జెస్సికా తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ కార్యదర్శుల సేవలు అభినందనీయం

ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి

**కొల్చారం( ప్రజాజ్యోతి) సెప్టెంబర్ 25 :** గ్రామపంచాయతీ కార్యదర్శుల సేవలు అభినందనీయమని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం కొల్చారం మండల పరిషత్ సమావేశ మందిరంలో మండల ప్రత్యేక అధికారి జిల్లా విద్యాధికారి ప్రొఫెసర్ రాధాకిషన్ అధ్యక్షతన మండల స్థాయి అధికారులు పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక అధికారులతో మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, సమస్యలు,మిషన్ భగీరథ తాగునీటి సరఫరా తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. ఏడాదికాలంగా పంచాయతీ కార్యదర్శులకు నిధులు రాకున్నా అప్పులు చేసి ఇంట్లో బంగారాన్ని కుదువ పెట్టి గ్రామపంచాయతీ లలో అభివృద్ధి పనులు పంచాయతీ కార్యదర్శులు చేస్తున్నారని ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులు సేవలను ఎమ్మెల్యే కొనియాడారు. మండలంలో ఒక గ్రామ పంచాయతీ కార్యదర్శి గ్రామ జనాభా కు అనుగుణంగా రూ. 2 నుండి రూ.5 లక్షల వరకు అప్పులు చేశారన్నారు. రెండు సంవత్సరాలుగా పంచాయతీ పాలకవర్గాలు లేకపోవడం ఏడాదికాలంగా ప్రభుత్వం నిధులు రాకుండా గ్రామ పంచాయతీలను పంచాయతీ కార్యదర్శులు నెట్టుకు వస్తున్నారన్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శులు పై భారం తగ్గాలంటే ప్రతి ఆవాసానికి మిషన్ భగీరథ తాగునీరు సరఫరా కావాలని ఆ దిశగా మిషన్ భగీరథ అధికారులు చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే మిషిన్ భగీరథ అధికారులకు




సూచించారు. ఈ సందర్భంగా మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు ఉపాధి హామీ పథకంలో ప్రహరీ గోడల నిర్మించేలా ప్రతిపాదన లను సిద్ధం చేయాలని, ఎంఈఓ సత్యనారాయణరావు ను ఆదేశించారు. కొంగోడు, అంసన్పల్లి వసరం తండాలో రెవెన్యూ అటవీ శాఖల మధ్య వివాదంతో రైతులకు గతంలో పట్టాలు ఇచ్చినప్పటికీ ఇంకా రైతులు పంటలు సాగు చేసుకోవడం లేదని వెంటనే సమస్య పరిష్కరించేలా చర్య తీసుకోవాలని తహసిల్దార్ శ్రీనివాసచారికి ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రఫిక్ ఉన్నిసా బేగం, డిప్యూటీ తహసిల్దార్ నాగవర్ధన్ ఎంపీఓ కృష్ణవేణి, మండలంలోని పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందించాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

- స్వస్త్ నారి సశక్తి పరివార్ అభియాన్
వైద్య శిబిరాలు ద్వారా ప్రజలకు మెరుగైన వైద్యసేవలు
- పాఠశాలల అభివృద్ధి పనులు పక్కా ప్రణాళిక ద్వారా పటిష్ట చర్యలు
- టేక్మాల్ మండల కేంద్రంలోని పీ.హెచ్.సీ, మోడల్ స్కూల్, కే.జీ.బీవీ పాఠశాలలో తనిఖీ
- స్వస్త్ నారి సశక్తి పరివార్ అభియాన్
వైద్య శిబిరాలు ద్వారా ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలి

**టేక్మాల్ (ప్రజాజ్యోతి) సెప్టెంబర్ 25:** గురువారం మండలంలో విస్తృతంగా పర్యటించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మోడల్ స్కూల్ కేజీబీవీలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పి.హెచ్.సీ ద్వారా అందిస్తున్న వైద్య సేవల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పిల్లల ఆరోగ్య పరిరక్షణ కోసం స్వస్త్ నారి సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా సీ.హెచ్. సీలో నిర్వహిస్తున్న ప్రత్యేక ఆరోగ్య శిబిరంలో పిల్లల వైద్య నిపుణులు, ఇతర స్పెషలిస్టు డాక్టర్లు అందుబాటులో ఉన్నారా అని పరిశీలించారు. ఈ శిబిరంలో పిల్లల ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి వైద్య సేవలు అందించడం జరుగుతోందని, దీనిని దృష్టిలో పెట్టుకొని ఈ శిబిరాలను పిల్లలు సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. శిబిరాల గురించి ముందుగానే అన్ని గ్రామాల్లో విస్తృత ప్రచారం చేయాలని ఆదేశించారు. మొబిలైజేషన్ ద్వారా లబ్ధిదారులను గుర్తించి, ప్రత్యేక వైద్యులు పాల్గొనే ఈ శిబిరాలకు తరలించాలని




అన్నారు. లబ్ధిదారులకు ప్రత్యేక వైద్య నిపుణుల సేవల గురించి వివరించి వారి అవసరానికి అనుగుణంగా మొబిలైజ్ చేయాలన్నారు. మరింత మెరుగైన ఆరోగ్య సేవలు అవసరం ఉన్న వారిని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి రిఫర్ చేయాలన్నారు. అనంతరం మోడల్ స్కూల్ కస్తూరిబా గాంధీ విద్యాలయాన్ని పరిశీలించి పాఠశాల అభివృద్ధి పనులకు సంబంధించి నివేదికల తయారుచేసిన సందర్భంలో మౌలిక వసతులపై ఆరా తీశారు. మెరుగైన వసతులు కల్పించి విద్యార్థులకు గుణాత్మక విద్య అందించే దిశగా ముందుకు పోతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎమ్మార్వో తులసిరాం, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సాయిలు, డాక్టర్ హర్షిత ,స్టాఫ్ నర్సు దుర్గా, ఎఎన్ఎం లు భూదేవి, సావిత్రి, పుష్పలత, విజయ, నవీన సరోజ,ఆయుష ఫార్మాసిస్టు సుష్మిత, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# సబ్సిడీ పై వ్యవసాయ పరికరాలకు దరఖాస్తుల ఆహ్వా మండలం

వ్యవసాయ అధికారి స్రవంతి

**మనోహరాబాద్, సెప్టెంబర్ 25 ( ప్రజా జ్యోతి )** మెదక్ జిల్లా మనోహరాబాద్,మండల్ వ్యవసాయ ద్వారా బ్యాటరీ స్ప్రేయర్స్, కల్టివేటర్స్, పవర్ టిల్లర్స్, రోటోవేటర్, పవర్ వీడర్, సీడ్ కమ్ ఫెర్టీ డ్రిల్ కొరకు అవసరం ఉన్న రైతులు అప్లికేషన్ ఫారం తో సహా పట్టా పాస్బుక్ జిరాక్స్ ఆధార్ కార్డ్, పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు , ట్రాక్టర్ పరికరాలు గాను ఆర్


Annexure-1

సి జిరాక్స్ వ్యవసాయ కార్యాలయం లో ఇవ్వగలరు. గురువారం, వ్యవసాయ అధికారి స్రవంతి సూచిస్తూ వివరాలు తెలిపారు.చిన్న,సన్నకారు, మహిళ, ఎస్సీ , ఎస్ టి, రైతులకు గాను 50 శాతం, ఇతర రైతులకు 40 శాతం సబ్సిడీ పొందవచ్చు. ఇది వరకు లబ్ధి పొంది ఉన్న రైతులు అర్హులు కాదు. ఇతర వివరాల గురించి వ్యవసాయ కార్యాలయం లో సంప్రదించగలరు.

## రాజరాజేశ్వరుని కొమురవెల్లి మల్లన్నను దర్శించుకున్న స్వాములు

ఆధ్యాత్మిక భావనలో కొల్చారం యువత




**కొల్చారం (ప్రజాజ్యోతి )సెప్టెంబర్ 25 :** మండల కేంద్రం కొల్చారంలో యువత ఆధ్యాత్మికం వైపు నడుస్తుంది. రంగంపేట ఆశ్రమ పిఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామివారి ఆశీస్సులతో కొల్చరం మండల యువత ఆధ్యాత్మికం వైపు నడుస్తుంది కుల్చారంలోని యువకులు దేవీ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని 11 రోజుల పాటు అమ్మవారి మాలలు ధరించి నవరాత్రులు దీక్షబునారు ఇందులో భాగంగా గురువారం నాడు మాల ధరించిన భక్తులు దైవ దర్శనాలకై వేములవాడ రాజరాజేశ్వరుడు, సిద్దిపేట జిల్లా కొండపాక లోని అష్టాదశ శక్తి పీఠాలు, కొమురవెల్లి మల్లికార్జున స్వామి, విద్యా సరస్వతి వర్గల్ దేవాలయాలను దర్శించుకున్నామని సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జూలకంటి సంగమేశ్వర్ మాట్లాడుతూ శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని స్థానిక శివాలయం వద్ద దుర్గామాత నవరాత్రుల పూజలు నిర్వహిస్తున్నామని అందులో భాగంగా మాలలు ధరించి దీక్షపూనమన్నారు. ఈ కార్యక్రమంలో గంగసాని రాజిరెడ్డి, పాల్వంచ రామకృష్ణ గౌడ్ పాలాట అశోక్ గౌడ్, శివకుమార్ గౌడ్ కుమ్మరి నాగరాజు పెద్దాపురం అశోక్ రమేష్ కృష్ణ నింగోళ్ల చెన్నయ్య ఆకుల సిద్ధిరాములు, ఎండుగుల కృష్ణ, చింతల రామనుజం, చౌరి గారి చిన్న రాములు, నింగోళ్ల లచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.

## విశ్వ మానవుడు దీన్ దయాల్ ఉపాధ్యాయ,,,,,



ఏకీకృత పాలన కోసం పోరాటం చేశాడు,,,, ప్రాణాలకు విలువ ఇవ్వకుండా కట్టుబడ్డ దీన్ దయాల్,,,, మై భారత్ యువ భారత్ యువజ్యోతి ఆధ్వర్యంలో మొక్కల నాటే కార్యక్రమం,,,,, ప్రజా జ్యోతి రామాయంపేట సెప్టెంబర్ 25,, దీన్ దయాళ్ ఉపాధ్యాయ జన్మదినం సందర్భంగా మై భారత్ యువ భారత్ రామాయంపేట యువ జ్యోతి ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా రావి మరియు తులసి చెట్లను కళాశాల మైదానంలో యువజ్యోతి కోఆర్డినేటర్ సత్యనారాయణ ఆధ్వర్యంలో జ్యోతి స్పోర్ట్స్ క్లబ్ ఫుట్బాల్ మరియు క్రీడాకారులు నాటారు ఈ సందర్భంగా యువజ్యోతి కోఆర్డినేటర్ సత్యనారాయణ మాట్లాడుతూ ఏకాకృత పాలన ప్రజల ఐకమత్యం కోసం పోరాటం చేయడమే కాకుండా తన ప్రాణాలను కూడా లెక్కచేయకుండా త్యాగం చేసి మరణాంతరం కూడా జీవించిన విశ్వమానవుడని ఆయన అడుగుజాడల్లో అందరు నడవాలని కోరారు ఈ కార్యక్రమంలో అభిరామ్ శశి మహేష్ చందు మనోజ్ కుమార్ లడ్డు విష్ణు తదితరులు పాల్గొన్నారు

# పహారా వేసే బాధ్యత వీపీవోలదే

పోచారం ప్రాజెక్టు ను సందర్శించిన ఎస్పీ

పర్యాటకుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

జిల్లా ఎస్పీ డి వి శ్రీనివాస్ రావ్ ఆదేశం



**మెదక్ (ప్రజాజ్యోతి ) సెప్టెంబర్ 25:** మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు హవేలీ ఘనపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆకస్మిక తనిఖీలు చెప్పట్టారు. ఈ తనిఖీల్లో ఎస్పీ పోలీస్ స్టేషన్ రికార్డులు, కేసుల నమోదు స్థితి, పెండింగ్ కేసుల పురోగతి, బీట్ పుస్తకాలు, సిబ్బంది హాజరు రిజిస్టర్, వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించారు. వీపీవోలు (విలేజ్ పోలీస్ ఆఫీసర్స్) తమ పరిధిలోని ప్రతి గ్రామాన్ని క్రమం తప్పకుండా సందర్శించి, నేర నివారణ చర్యలు తీసుకోవాలని, చిన్న చిన్న వివాదాలను ముందుగానే గుర్తించి పరిష్కరించాలని ఆయన స్పష్టం చేశారు. గ్రామాలలో శాంతి భద్రతలు కాపాడటమే కాకుండా, నేరపూరిత కార్యకలాపాలపై పహారా వేసే బాధ్యత వీపీవోలదని ఎస్పీ గుర్తు చేశారు. ఇక మరోవైపు, వాతావరణ శాఖ మెదక్ జిల్లాకు ఎల్లో అలర్ట్ ప్రకటించిన నేపథ్యంలో, ఎస్పీ పోచారం ప్రాజెక్టు వద్ద నీటి వృద్ధి పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పికెట్ విధుల్లో ఉన్న పోలీస్ సిబ్బందికి పర్యాటకులను నీటి వైపు వెళ్లనీయకుండా అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు మాట్లాడుతూ, ప్రజల భద్రత పోలీసుల ప్రథమ కర్తవ్యమని, ప్రతి అధికారి, సిబ్బంది తమ బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తించాలని సూచించారు. సిబ్బందికి ఏమైనా సమస్యలు ఉంటే తెలియజేయాలనీ అన్నారు. ఎస్పీ వెంట సీఐ జార్జ్, సిబ్బంది ఉన్నారు. ర

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 26 న మెగా పేరెంట్స్ సమావేశం నిర్వహణ కలదు

ప్రిన్సిపల్ ఉమామహేశ్వర్



**కల్హే ర్. 25. సెప్టెంబర్. ట(ప్రజా జ్యోతి)ఃः** సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ ప్రభుత్వ కళాశాలలో నియోజకవర్గంలో ఉన్న ఏకైక ప్రభుత్వ కళాశాలలో పట్టణంలో, ఉన్నటువంటి ప్రభుత్వ జూనియర్ కళాశాల లో, బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆదేశాలను అనుసరించి, మెగా పేరెంట్స్ మీటింగ్ 26.9.2025,, నాడు ఉదయం 10.30 మధ్యాహ్నం 1.00 గంటల వరకు పేరెంట్స్ మీటింగ్ ఉంటుందని, కాలేజ్ ప్రిన్సిపల్ ఉమామహేశ్వర్ తెలిపారు. ఇటీవల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు అయిన సంస్కరణలు ల్యాబ్ మెటీరియల్, స్పోర్ట్స్ మెటీరియల్, పంపిణీ మరియు విద్యార్థుల స్పెషల్ రికగ్నిటెషన్, అటెన్ డేన్స్, పోటీ పరీక్షల నిట్, ఎంసెట్ లకు సంబంధించి. ఫెసిక్స్వు, ఖానావాలా, క్లాట్ ఎగ్జామ్ ల ఆన్లైన్ క్లాస్లు జరుగుచున్నవి. మరియు హెల్ప్ ప్రోగ్రామ్ లో భాగంగా ధ్యానము, మానసిక ఒత్తిడి నివారణ, కళాశాల విద్యార్థి విద్యార్థులకు ఉపయుక్తంగా ఉన్నాయి. అదే సమయంలో కళాశాలలకు డిజిటల్ క్లాసెస్ త్వరలో ప్రారంభం కానున్నాయి. వీటిలో భాగంగా తల్లిదండ్రులు విలువైన సూచనలు సలహాలు తీసుకుంటూ, వారి పిల్లల విద్యా ప్రగతిని, అకాడమిక్ పురోగతిని రావాలని కాలేజీ ప్రిన్సిపల్ ఉమామహేశ్వర్, తోపాటు ఉపాధ్యాయ బృందం, సత్యనారాయణ, విట్టల్, ఓం ప్రకాష్, బసవరాజ్, రమేష్, ఉపాధ్యాయురాలు కవిత, గంగాధర్, జ్ఞానేశ్వర్, మోహన్, హనుమంతు, ఇమ్రాన్, విద్యార్థి విద్యార్థుల తల్లిదండ్రులు తప్పకుండా రావాలని తెలపడం జరిగింది.

# కమిషన్ల కోసం అభివృద్ధి నాశనం చేసిన మాజీ ఎమ్మెల్యే పద్మ హరీష్ రావు,,,,,



నేడు రామాయంపేట కాకుండా మెదక్ వెనుకబడడానికి వీరే కారణం,,,, కాంట్రాక్టర్లను కమిషన్ ఇవ్వకుంటే బెదిరించి ఆపిన ఆధారాలు ఉన్నాయి,,, కాంగ్రెస్ ఆల్ గారెంటీలు ఇచ్చి నిరూపించింది,,, తెలంగాణ కాంగ్రెస్ అధికార ప్రతినిధి పల్లె రామచంద్ర గౌడ్,,,, ప్రజా జ్యోతి రామయంపేట్ సెప్టెంబర్25 మెదక్ నియోజకవర్గ ముఖ్యంగా రామాయంపేట రోడ్లు అధ్వానంగా మారడానికి కాంట్రాక్టర్లు పారిపోవడానికి మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి మాజీ మంత్రి హరీష్ రావు కారణమని తెలంగాణ కాంగ్రెస్ అధికార ప్రతినిధి పల్లె రామచంద్ర గౌడ్ అన్నారు ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ రోడ్లు సగంగా ఆగిపోవడానికి కాంట్రాక్టర్లు కమిషన్ ఇవ్వకపోతే బెదిరించడంతో రోడ్లు మధ్యలోనే ఆపేసి వెళ్లిపోయారని ఆయన ఆరోపించారు దీనికి సంబంధించిన ఆధారాలు తన వద్ద ఉన్నాయని అవసరం ఉంటే నిరూపిస్తానని ఆయన అన్నారు ఇలాంటి అవినీతికి పాల్పడి వందల కోట్ల వేల కోట్ల రూపాయలకు తో ప్రజాధనం దోసుకున్నారన్నారు రాజకీయాలకు రాకముందు ఎన్నికలు కాకముందు రాజకీయాలకు రాకముందు ఉన్న వారి ఆస్తులు ఎంత అని ఈరోజు వేలకోట్లలో ఎక్కడి నుండి వచ్చిందని ఆయన ప్రశ్నించారు మీరు అవినీతి పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను పూర్తి చేయడమే కాకుండా రైతులకు సామాన్య ప్రజలకు అండగా ఉంటుందని రాహుల్ గాంధీ చేపట్టిన కార్యక్రమాలు ప్రజలకు అందుబాటులో వస్తున్నాయని అన్నారు

## ఘనంగా బతుకమ్మ సంబరాలు



**టేక్మాల్ (ప్రజాజ్యోతి) సెప్టెంబర్ 25:** మనిషి జీవితం ప్రకృతితో విడదీయరాని అనుబంధం పెనవేసుకొని ఉంటుందని తెలియచెప్పే పండగ బతుకమ్మ, పూలను పూజించే విశిష్టమైన పండగ బతుకమ్మ. మండల పరిధిలోని బర్దిపూర్ లో వర్షాన్ని సైతం లెక్కచేయకుండా అట్ల బతుకమ్మ పండగ సంబరాలు ఆడపడుచులు తమ ఆట పాటలతో ఘనంగా జరుపుకున్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

**లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్:**



కొండాపూర్ ప్రజా జ్యోతి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను సంగారెడ్డి శాసన సభ్యులు చింతా ప్రభాకర్ గురువారం లబ్ధిదారులకు అందజేశారు. సంగారెడ్డి లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో కొండాపూర్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో కొండాపూర్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాక్యం విఠల్. నాయకులు పాండురంగం. కాసాల బుచ్చిరెడ్డి. మనోహర్ గౌడ్. శ్రీధర్ రెడ్డి. రుక్మొద్దీన్. షఫీ. సత్యానందం. తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ గురు పీఠంలో విశేషపూజలు.

**అన్నదాన వితరణ చేసిన శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పెద్దగోని శివకుమార్ గౌడ్ రమాదేవి దంపతులు**



**శివ్వంపేట ప్రజాజ్యోతి సెప్టెంబర్ 25:** గూడూరు శ్రీగురుపీఠంలో భక్తులు దత్తాత్రేయ స్వామికి, షిరిడి సాయినాధుడికి అభిషేకం, అర్చనలు నిర్వహించడం జరిగినది. శ్రీగురుపీఠం చారిటబుల్ ట్రస్టు ఫౌండర్ చైర్మన్ జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్, రమాదేవి దంపతుల ఆధ్వర్యంలో దివ్యమూర్తులైన శ్రీదత్తాత్రేయ స్వామి,షిరిడి సాయినాథునికి భక్తులు విశేష పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈసందర్భంగా శ్రీగురుపీఠం ట్రస్టు చైర్మన్ శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ శ్రీపాదవల్లభ స్వామి జననం పరమ పవిత్రమైనదని, శ్రీపాదవల్లభుల దర్శనం భాగ్యంతో పాటు రోజంతా స్వామివారి నామస్మరణ చేస్తే సర్వ అరిష్టాలు తొలగిపోతాయని ఆయన తెలిపారు. శ్రీసాయినాథ స్తవన మంజరి పూర్తి చేసిన రోజు అయినందున భక్తులు స్వామివారి దర్శనం చేసుకోవడం పూర్వ జన్మ సుకృతమని ఆయన అన్నారు. అనంతరం శ్రీగురుపీఠం ట్రస్టు తరుపున భక్తులకు కొడకంచి సుదర్శన్ గౌడ్, శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్ ఇద్దరు సమిష్టి ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీగురుపీఠం ట్రస్టు సభ్యులు, ఇతర గ్రామాల నుండి వచ్చిన భక్తులు తదితరులు పాల్గొన్నారు.